Truth of News

సూర్య

http://www.suryavastavam.in

వాస్తవం

రాయలసీమ జిల్లాలు

మంగళవారం | 9 జూలై 2024 | పేజీలు 8

# మానవత్వం చాటిన జమియతే ఉలమాయే హింద్

**-హత్రస్ తొక్కిసలాటలో చనిపోయిన, గాయపడిన వారికి ఆర్థిక సాయం**



**అమరావతి, సూర్య వాస్తవం, ప్రత్యేక ప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ తొక్కిసలాటలో చనిపోయిన హిందూ భక్తుల కుటుంబాలకు 10000,గాయపడిన వారికి 5000 ఆర్థికసహాయం చేశారు జమియత్ ఉలమా-యే- హింద్.ఈ కార్యక్రమాన్ని మనసులను కలిపే కార్యక్రమంగా జాతీయ అధ్యక్షులు హజరత్ మౌలానా అర్షద్ మదని చెప్పారు.జామియతే ఉలేమా యే హింద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక భూమిక పాత్రలో పోషించిన ధార్మిక సంస్థ అప్పటి నుండి నేటి వరకు దేశంలో జరిగే ప్రతి ఇబ్బందికర పరిస్థితిలో వాటిని చక్కబెట్టే కార్యక్రమంలో ముందు వరుసలో ఉన్న సంస్థగా గుర్తింపు పొందింది.





వైయస్ఆర్ జయంతి సందర్భంగా ఇడుపులపాయలో ఏపిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డి గారు 'సూర్య వాస్తవం దినపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం, చిత్రంలో ఏపిసిసి మీడియా ఛైర్మెన్ తులసి రెడ్డి, సూర్య వాస్తవం జిల్లా ప్రతినిధులు

# 'సూర్య వాస్తవం' దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

**- ఏపి సిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ**

**-వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి సందర్భంగా**

**ఇడుపులపాయలో సూర్య వాస్తవం" తెలుగు దిన పత్రికలి ఇనాగురేషన్**

ఇడుపులపాయ సూర్య వాస్తవం :దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గారి 75 వ జయంతి సందర్భంగా ఇడుపులపాయ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ మరియు ఏ. పి.సి.సి మీడియా చైర్మన్ తులసి రెడ్డి గారితో సోమవారం నాడు " సూర్య వాస్తవం" తెలుగు దిన పత్రిక ఆమె చేతుల మీదుగా ఇనాగురేషన్ చెయ్యడం జరిగింది.

మిగతా 11లో

# సంక్షేమం, అభివృద్ధి అంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి



**-వైయస్ ఆశయాల కోసం షర్మిలమ్మ ముళ్లబాటను ఎంచుకున్నరు**

**-షర్మిలమ్మ పోరాటం వృధా కాదు**

**-2029 లో షర్మిలమ్మ సీఎం అవుతారు -తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**

**అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి:** వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 35 మంది నేతలకు కార్పొరేషన్ చైర్మన్ల పదవులు అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి. కష్టపడ్డ ప్రతీ నేత, కార్యకర్తకు పదవులు దక్కాలన్న వైఎస్సార్ స్ఫూర్తితోనే ఈ నియామకాలు చేపట్టామన్నారు.గాంధీ భవన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని వైఎస్సార్ సంకల్పించారని గుర్తు చేశారు.ఆ స్ఫూర్తితో రాహుల్ ను ప్రధానిని చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళన చేయాలన్న ఆలోచన సైతం వైఎస్సార్ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున తాను తెలంగాణ పీసీసీగా బాధ్యతలు చేపట్టానని.. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ వారసులు అందరూ కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' కార్యక్రమంలో ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్**

**కడప సూర్య వాసం క్రైమ్:** జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్., పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో బాధితులతో

మిగతా 2లో



## నీతి సాహిత్య రారాజు వేమారెడ్డి



**దువ్వూరు, సూర్య వాస్తవం :**తెలుగు సాహిత్యపు వెలుగు రేఖ వేమారెడ్డి, నీతి సాహిత్య రారాజు వేమారెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సత్యసాయి జిల్లా తలుపుల మండలం కటారు పల్లె గ్రామంలో వెలసి ఉన్న వేమారెడ్డి దేవాలయములను ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేమారెడ్డి రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రజాకవి అని అన్నారు. ఈయన అనేక వేల పద్యాలను ఆట వెలది చందస్సులో అలావోకగా లోకానికి అందించారు. సమాజంలోని మించి చెడుల్ని, జీవిత సత్యాలను తెలియజేసిన మహాయోగి, మట్టిలో పుట్టి మహోన్నతమైన శిఖరాలను అందుకున్న మానవతా మూర్తి, మనషుల మధ్య తిరుగుతూనే సత్యాలను మానవ జీవిత నిత్యాన్వేషణతో దర్శించి విమర్శించిన వివేకి మన వేమన. అలాంటి గొప్ప వ్యక్తి గ్రామానికి వెళ్లి ఆయన దేవాలయాలను దర్శించడం ఎంతో గర్వంగానే జగన్మోహన్ రెడ్డి తెలిపారు ముందుగా ఆయన సమాజం సందర్శించి రెడ్డి సంఘం సభ్యులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెడ్డి సంఘం సభ్యులు అమ్మిరెడ్డి వెంకటనాగిరెడ్డి, బొమ్ము లక్ష్మి పుల్లారెడ్డి, అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, నారుపల్లె లక్ష్మీనారాయణరెడ్డి, గువ్వల వెంకటసుబ్బారెడ్డి, కమతం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీతికి నిలబడ్డ రాజకీయ నాయకుడు ఒక్కడే వైయస్సార్

**-మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనువాసులు,**



**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం:**నీతి నిజాయితీ రాజకీయాలతో నిలువుటద్దం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన జయంతిని పురష్కరించుకుని 75వ జన్మదిన కార్యక్రమాన్ని స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన మాటకు నిజాయితీగా కట్టుబడి రాజకీయాలు నడిపే వారిని కొరముట్ల అన్నారు. ముఖ్యంగా 75వ జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక పట్టణం లోని టోల్గేట్ వద్దనున్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి , మంగంపేట పారీ శ్రామిక వేత్త గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి,సి డి నాగేంద్ర, శెట్టిగుంట షఫీ, అనంతరాజుపేట షఫీ, బండారు మల్లికార్జున, వాటర్ ప్లాంట్ రాజా, సర్పంచులు ఆనాల చెంగల్ రెడ్డి, కృష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొప్పల శంకరయ్య ముజీబు,వై కోటకు చెందిన రిటైర్డ్ డిఎస్పి సుబ్బారావు, అన్వర్ భాష, సి హెచ్ రమేష్,కె రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, దళిత నాయకులు కూని చంద్రయ్య, కరిముల్లా, మహిళా నాయకురాలలు , హస్తి సుప్రజ,రాజేశ్వరి, అరుణ, లత , వైసీపీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**గుంతకల్ (సూర్య వాస్తవం)** పట్టణంలో యస్‌జెపిహై స్కూల్‌వద్ద ఉన్న భాగ్యనగర్ కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ టిడిపి నాయకులు రామాంజనేయులు, కాలనీవాసులు కలసి సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణకు రహదారి రాకపోకల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ భాగ్యనగర్‌కి వెళ్ళు దారిలో ధర్మవరం రైల్వే గేట్ వద్ద గేటు మూసినప్పుడు అంతరాయం, రాకపోకలకు పక్కనే ఉన్న మోరీ ద్వారా వెళ్లడానికి మురికి నీరు ప్రవహిస్తూ అదేవిధంగా వర్షాకాలంలో పూర్తిస్థాయిలో మోరి వర్షపు నీటితో జలమయమవుతుందని వాహనదారులకు కాలి నడకన వెళ్లే బాటసారిలకు సమస్యలు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు జాఫర్, నూర్ భాషా, రవికుమార్, ఇమామ్ హుస్సేన్, బందెప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో ఎస్సై

తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం అనే మాట వినబడకుండా చేసేందుకు సీఎం రేవంత్రెడ్డి ఏసీబీకి కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే లంచం తీసుకున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని, కేసులు బుక్ చేసి కోర్టుల్లో హాజరుపరచాలంటూ స్పష్టం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై మాటు వేసి లంచం డిమాండ్ చేస్తున్న అధికారులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ మెదక్ జిల్లాలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో లంచం తీసుకుంటూ హావేలి ఘనపూర్ ఎస్సై ఆనంద్ అధికారులకు చిక్కాడు. ఓ కేసు విషయంలో బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా పక్కా ప్లాన్ ప్రకారం ఎస్సై ఆనంద్ ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.




## ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ www.cybercrime.gov.in ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (N.C.R.P) లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ సూచించారు.

## గూగూడు లో ఏర్పాట్లు పగడ్బందిగా చేయాలి : రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి





**నార్పల సూర్య వాస్తవం:** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన గూగూడులో కుళ్ళాయస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని పోలీసులను ఆదేశించారు.అదేవిధంగా సోమవారం సాయంత్రం గూగూడు గ్రామంలోని పార్కింగ్, భక్తులు విడిది చేసే ప్రాంతాలను ఎస్ఐ రాజశేఖరరెడ్డి పర్యవేక్షణలో ఇప్పటివరకు తీసుకున్న ఏర్పాట్లను స్వయంగా వెళ్లి పరిశీలించారు.వచ్చే లక్షలాది భక్తులకు రక్షణ కల్గించే విషయంలో ఎలాంటి వడిదుడుకులు లేకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఆలయ పరిసరాలలోని ప్రదేశం కు వెళ్లేలా చూడాలన్నారు.అనంతరం జంట దేవాలయాలలో నీ కుల్లాయ స్వామి,ఆంజనేయ స్వామి అర్చకులు డిఎస్పీ కి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని శోభ, అర్చకులు హుసేనప్ప, సకీర్, గోపాలస్వామి,సర్పంచ్ రమణ కుమారి శివయ్య,రాజన్న,ఓబులేసు, చేకెన రాజన్న,ఎంపీటీసీ రాజశేఖరరెడ్డి,మండల కోఆప్షన్ సభ్యురాలు శాబీరాభి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్ధులు ఆరోగ్య విద్యుత్‌తో పాటు సామాజిక వైద్యం నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

**-ప్రభుత్వ కళాశాల( కడప) ప్రిన్సిపల్ డా: సురేఖ**

చెన్నూరు, సూర్య వాస్తవం :- వైద్య విద్యార్థులు ఆరోగ్య విద్యతో పాటు సామాజిక వైద్య పరిశోధనను లక్ష్యంగా చేసుకుని నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ వైద్య కళాశాల కడప, ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సురేఖ అన్నారు, చెన్నూరు వనం వీధిలో సోమవారం ఆమె విద్యార్థులచే "ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమాన్ని "ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు ఆరోగ్య విద్యతోపాటు సామాజిక వైద్యాన్ని పరిశోధనాత్మక మైన ఆలోచన విధానాలను లక్ష్యంగా చేసుకొని, దానిపై సంపూర్ణ నైపుణ్యాభివృద్ధి సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఇందులో ప్రతి విద్యార్థి తనకు నిర్దేశించిన ఐదు గృహాలలో సర్వే చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు, ఈ సర్వే లక్ష్యం వారికి నిర్దేశించిన ఐదు కుటుంబాలలో ప్రతి కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, వారికి ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకోవాలన్నారు, అలాగే ఆ కుటుంబంలో బిపి, షుగర్, బరువు, ఎత్తు, రక్తహీనత అదేవిధంగా ఇతర ఆరోగ్య సమస్యల మీద సర్వే నిర్వహించాలని తెలియజేశారు, వారికి నిర్దేశించినటువంటి ఐదు సంవత్సరాలలో ఆయా గ్రామాలలోని గృహాలలో ఇలాంటి వైద్య పరమైన సమస్యలు ఉన్నాయి, వాటికి ఏ విధమైన చికిత్స అందించాలి, అదేవిధంగా మళ్లీ రాకుండా ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలి వంటి విషయాలపై ప్రతి విద్యార్థి తమ కోర్స్ అయ్యేలోపల స్టడీ చేయాలని, వీటన్నిటిపై విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నప్పుడే గ్రామాలలో వారికి నిర్దేశించిన ఐదు కుటుంబాలు ఆరోగ్య సమస్యలను సవివరంగా తెలుసుకోగలరని, అలాగే వారితో మన గలుగుతారని ఆమె వైద్య విద్యార్థులకు వివరించడం జరిగింది, మొత్తం 11 రోజులలో



విద్యార్థులందరూ కలిసి ఆరోగ్య విషయాలను గ్రామస్తులు నుండి సేకరించి సమగ్ర నివేదికను రూపొందించుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ గోపికృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ విజయ్ కుమార్, మెడికల్ అధికారి డాక్టర్ చందన, మెడికల్ అధికారి డాక్టర్ బి చెన్నారెడ్డి, డాక్టర్ సతీష్, చెన్నూరు పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి




**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని తహసిల్దార్ ఉమారాణి, మండల అభివృద్ధి అధికారి సుగుణ శ్రీలు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ ఉమారాణి, మండల అభివృద్ధి అధికారి సుగుణ శ్రీలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు .వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈ ఓపిఆర్డి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత ఆరోగ్యశ్రీ ప్రదాత వై.యస్.ఆర్

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారు ఇలగం రెడ్డి తిరుపాల్ రెడ్డి**



**దువ్వూరు, సూర్య వాస్తవం :**మరపురాని మహానేత, ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల ఆశ జ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరుగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరాకి మహబూబ్బాషా లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో దివంగత మహానేత శ్రీ.వైయస్.రాజశేఖర్ రెడ్డి 75 వజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, చిరాకి మహబూబ్ బాషా, కోగటం వీరారెడ్డి, కానాల ఓబుల కొండారెడ్డిలు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డి అని ఆయన చేసిన సేవలు మరువలేని ప్రజలు ప్రతిఇంటిలో రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే విధంగా ప్రజలు స్థానం కలిపించారని పేదల పాలిట దేవుడిలా ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిలిపోయే స్థానం సంపాదించుకున్న వైస్.రాజశేఖర రెడ్డి గారు ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచిపోయారని అలాగే తండ్రి ఆశయాలను వారసత్వంగా పొందిన వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మన రాష్ట్ర ప్రజలకు రాజన్న పుత్రుడిలా పేద బడుగుబాలహీన వర్గాలకు అండగా నిలబడి తండ్రి కంటే నాలుగు అడుగులు ముందుకు వేసి పరిపాలనా గొప్పగా సాగించారని అన్నారు. అలాగే మండల పరిధిలో గుడిపాడు, చిన్న సింగన పల్లె, కానగుదురు, మురళి నగర్, ఎర్రబల్లె, ఇడమడక, కృష్ణం పల్లె, చింతకుంట, నీలాపురం తదితర గ్రామాలలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉప సర్పంచ్ కొట్టే మురళి, మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి, యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, రమణయ్య నాయుడు, రాజుపాలెం మహబూబ్ షరీఫ్, శివ నాగేంద్ర,ఎంపీటీసీ జేష్ఠది రఘు,ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి,నారుపల్లె చక్రధర్ రెడ్డి, నాగ సుధాకర్ రెడ్డి, సన్న పల్లె దస్తగిరి,జేష్ఠది ఆనందరావు, మిద్దె రసూల్ గౌస్, అందే రమేష్, అర్ధాకుల కృష్ణయ్య ఆయా గ్రామాల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి**




**వీరబల్లి, సూర్య వాస్తవం:** వీరబల్లి దేశంలో ప్రతి పౌరుడికి ప్రతి విద్యార్థికి న్యాయ చట్టాలపై అవగాహన ఉండాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి స్థానిక ప్రభుత్వ వీరబల్లి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మరియు అన్నమయ్య జిల్లా లీగల్ సర్వీస్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు సదస్సులో వీరబల్లి మండల అధ్యక్షులు గాలివీటీ రాజేంద్రనాథ్ రెడ్డి యువ న్యాయవాది సుంకు రవీంద్ర హాజరై మాట్లాడుతూ నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని ఈ దేశంలోని చట్టాల పైన ప్రతి ఒక్క పౌరుడికి అవగాహన కలిగి ఉండాలని ఏ సందర్భంలోనైనా ఏ పౌరుడికైనా ప్రాథమిక హక్కులకు ఆటంకం కలిగితే ఎలా పరిష్కరించుకోవాలి హైకోర్టులో సుప్రీంకోర్టులో ఆర్టికల్ 32 ఆర్టికల్ 226 ప్రకారం రిట్ పిటిషన్ ఎలా వేయాలి ప్రాథమిక హక్కుల్ని ఎలా కాపాడుకోవాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యల పైన గృహింస చట్టం పైన సమాజంలో నానాటికి పెరిగిపోతున్న హింస పైన ప్రతి ఒక్క విద్యార్థి ప్రశ్నించి పోరాటం చేయవలసిన అవసరం ఉందని ప్రతి విద్యార్థి న్యాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసి మంచి న్యాయవాదిగా మంచి న్యాయమూర్తిగా వీరబల్లి జూనియర్ కళాశాల నుంచి ఎదగాలని అభిప్రాయపడ్డారు విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన మాట్లాడడం జరిగింది తాను చదువుకున్న జూనియర్ కళాశాలలో తనకు చదువు చెప్పిన గురువుల మధ్య ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని కళాశాల పూర్వ విద్యార్థి సుంకు రవీంద్ర సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల లెక్చలర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి




**కడప సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి ఆదేశానుసారంగా కె ప్రత్యూష కుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీ పెద్ద దర్గా నుండి అమీర్ థియేటర్ వరకు వరకు నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇబ్రహీం, సబ్ ఇన్స్పెక్టర్ రాయుడు, ఖాన్, కానిస్టేబుళ్లు, పార లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలు తెలియజేయండి.. పరిష్కరిస్తాం

**పామిడి రూరల్, సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజవర్గం పామిడి పట్టణంలో ఎనిమిదో వార్డు నందు సోమవారం కాలనీలో పర్యటిస్తూ కాలనీ వాసులతో తెదేపా నాయకులు మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజ్ విద్యుత్ మంచినీటి సమస్య ఉంటే తెలియ జేయండి కాలనీవాసులు. మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు మంచినీటి సమస్య రోడ్డు సమస్య.ఉందని తెలియజేసిన వెంటనే తెదేపా నాయకులు మాట్లాడుతూ పామిడి మండలం ఇంచార్జ్ గుమ్మను రు. ఈశ్వర్ కు తెలియజేసి.అతి త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గతంలో చాలామంది ప్రజాప్రతినిధులు చూసాము గాని గుమ్మనూరు కుటుంబ సభ్యులు మాత్రం ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి వారు మనలను నమ్మి ఓటు వేశారు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. బి మోహన్ కృష్ణ.కుమార్. నల్లబోతుల శ్రీనివాసులు. సుంకప్ప శ్రీరాములు. అశ్వత్థ గంప మల్లయ్య. వెంకటేష్. సాయి. హమాలి గోపాల్. తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



## దళితుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే ఆకేపాటి


**రాజంపేట సూర్య వాస్తవం :** దళితుల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆకేపాటి ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నేతలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నేటి తరాలకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఆయన కేవలం దళితులకు మాత్రమే కాక అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటు పడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు దండు గోపి, జడ్పిటిసి దాసరి పెంచలయ్య సత్యాల రామకృష్ణ, బొజ్జ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం అక్రమ రవాణా సమాచారం ఇస్తే నగదు బహుమతి

**-సిద్దవటం రేంజర్ కళావతి**

**సిద్దవటం సూర్య వాస్తవం:** ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబందించిన సమాచారం ఇస్తే నగదు బహుమతిని అందజేస్తామని సిద్దవటం రేంజర్ బి. కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్ లో గత మూడు రోజులుగా 4 బృందాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయన్నారు. ఒక్కో బృందంలో 8 మంది ఉంటారని 40 మంది కూంబింగ్ లో పాల్గొంటున్నారన్నారు. అలాగే రాత్రి, పగలు పెట్రోలింగ్ విధులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదన్నారు.



ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబందించిన వివరాలు ఇస్తే వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని, నగదు బహుమతిని అందజేస్తామని రేంజర్ తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



సోమవారం కదిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా జరిపించడం జరిగింది. ఆయన విగ్రహాన్ని పూల హారంతో అలంకరించడం జరిగింది అలంకరించిన నాయకులు కేకే ఖుదబకష్ అష్రఫ్. ఎం బాబా ఫక్రుద్దీన్ ఖాన్. నీలోఫర్. యనస్ భాయ్.శోకత్ అలీ ఖాన్. ఇర్ఫాన్ .స్ బావ తదితరులు పాల్గొన్నారు

## పత్తికొండలో...



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** మాజి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ఘనంగా నిర్వహించారు. పోచిమి రెడ్డి మురళీధర్ రెడ్డి ఆద్వర్యంలో స్థానికంగా ఉన్న చక్రాల రోడ్డులోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమ్మవారి శాల దగ్గర్లోని పోచిమి రెడ్డి సేవాదళ్ కార్యాలయంలో వైయస్సార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది మహిళలకు పార్టీలకతీతంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, సరోజ, వార్డు మెంబర్లు బోడా సావిత్రి, లైట్ నాగరాజు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కె .కోటేశ్వరరావు, గోవిందరాజు, బారిక బసన్న, ముని, సేవాదళ్ కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో...



**దువ్వూరు, సూర్య వాస్తవం** :చిరునవ్వుల రారాజు, మకుటం లేని మగ మహారాజు దివంగత ముఖ్యమంత్రి కీశే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షులు సంగణ లక్ష్మీనారాయణ రెడ్డి, చిన్న సింగనపల్లె మాజీ సర్పంచ్ రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ నోస్సం పెద్ద దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భూమిరెడ్డి పల్లె వెంకటశివారెడ్డి, తదితరులు కలసి చల్లబసాయపల్లె సమీపంలోని తెలుగంగ డ్యాం వద్దగల వైఎస్ఆర్ విగ్రహానికి పులమలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లక్కా వెంకటసుబ్బారెడ్డి, భూమిరెడ్డి పల్లె రామకృష్ణారెడ్డి ,నోస్సం సంజీవ రాయుడు, బండి సూల హుస్సేన్ ,యర్రగుంట్ల సాంబశివరెడ్డి, గంగిరెడ్డి, తిప్పసాని ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో...

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** దివంగతనేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలనుసోమవారం రాజంపేట పాత బస్టాండ్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక కేక్ కట్ చేసి మహానేత డాక్టర్ వైస్ విగ్రహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేకును కట్ చేశారు. న పేదలకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ 'కార్యక్రమంలో రాజంపేట సీనియర్ నాయకుడు పోలా రమణారెడ్డి, పట్టణాధ్యక్షుడు కృష్ణారావు , పట్టణ జేసిఎస్ కన్వీనర్ రమణ, పార్టీ నాయకులు పాపినేని విశ్వనాధ్ రెడ్డి, డీలర్ సుబ్బరామిరెడ్డి, మసూద్, దండు గోపి,నవీన్, వేణు గోపాల్ రెడ్డి, మండల కోప్షన్ భాష, భాస్కర్ రాజు, బొజ్జ పెంచలయ్య, ఎంపీటీసీ మధు, మాజీ ఎంపీటీసీ రెడ్డియ్య, మిరియాల సురేఖ, మునఫ్,కళ్యాణ్ రెడ్డి, రఘురామిరెడ్డి, శ్రీనివాసులు, గ్యాస్ రాజ, సురేంద్ర,పాల్గొన్నారు

## లేపాక్షిలో....



**లేపాక్షి (సూర్య వాస్తవం):** లేపాక్షి మండలం వైయస్సార్సీపి కన్వీనర్ జి నారాయణస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు సమక్షంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ వైయస్సార్ అమర్ రహే వైయస్సార్ అమర్ రహే అనే నినాదాలు చేశారు, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు, రాజకీయ చరిత్రలో కని విని ఎరగని రీతిలో వైయస్సార్ పరిపాలన సాగిందని ఆయన అమలుపరిచిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో తోడనీడుగా ఉన్నాయని వైసిపి నాయకులు పేర్కొన్నారు, వైయస్సార్ మరణించిన ఆయన పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా ఉందని వైసిపి కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు, వైయస్సార్ ఆశయానికి అనుగుణంగా ఆయన తనయుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, పులమతి సర్పంచ్ అశ్వత రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, నాయన పల్లి మాజీ సర్పంచ్ తిప్పన, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరులో....

**చెన్నూరు. సూర్య వాస్తవం:** మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు, చెన్నూరు పాత బస్టాండ్ వద్దగల వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి రైతులకు ఉచిత విద్యుత్ ప్రదాత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు, జోహార్ వైయస్ఆర్, జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు, అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమాను లకు ప్రజలకు పంచిపెట్టారు, ఈ సందర్భంగా గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరోతర కృషి చేశారని తెలిపారు, పేద ప్రజల ఆకలి బాధలు తెలిసిన ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం తోపాటు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉప్పు, పప్పు, నూనె వంటివి పంపిణీ చేసి పేద ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచిపోయారని తెలిపారు, వై ఎస్ ఆర్ సి పి యువ నాయకులు పెడబల్లె ప్రతిప్ కుమార్ రెడ్డి, మాజీ నేటి సంఘం డైరెక్టర్ లక్ష్మిరెడ్డి,టిఎన్ చంద్రారెడ్డి, రమేష్, ప్రసాద్, కిట్టు ,వెంకటసుబ్బయ్య తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి కడప జిల్లాకు చేసిన సేవలు మరువ రానివన్నారు, ఆయన జ్ఞాపకాలు , ఆయన చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు, చెన్నూరు ట్రంక్ రోడ్డులో పాత వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ విగ్రహానికి చెన్నూరు మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీచీర్ల సురేష్ యాదవ్, నాయకులు ఎర్ర సాని మోహన్ రెడ్డి, సర్పంచ్ కళ్యాణ్. సిద్ధవటం హరి,మైనార్టీ నాయకులు మునీర్ అహ్మద్, అన్వర్ భాష, భాషా మియ, అస్రఫ్ భాష,బీసీ నాయకులు అల్లి శ్రీరామ్మూర్తి, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ప్రొద్దుటూరులో...

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆరోగ్యశ్రీ కి ఆద్యుడు దివంగత ముఖ్యమంత్రి, మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ 75 వ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆయన భౌతికంగా మరణించిన ప్రజల హృదయాల్లో సదా జీవించే వుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, రాజుపాలెం ఉప మండలాధ్యక్షుడు వెలవలి నారాయణరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటీసిలు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు అన్నారు. సోమవారం మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురంలో...



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :**తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న నేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు.నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ తన పాలనలోనే దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తిగా పేదవాడి గుండె చప్పుడు విన్న నేతగా మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కి మాత్రమే దక్కుతొందన్నారు.మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే ఉచిత విద్యుత్, 108 ,ఆరోగ్యశ్రీ పథకం, జలయజ్ఞం కార్యక్రమం పేదలకు స్వంతింటి కలల సాకారం ,మహిళలకు పావలా వడ్డీ పథకం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు.మహానేత వైఎస్సార్ జలయజ్ఞం కార్యక్రమం ద్వారానే అనంతపురం వంటి కరువు ప్రాంతంలో నేడు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు తీసుకురావడం వల్లనే నేడు జిల్లాలో ఎక్కడ చూసినా సస్యశ్యామలం కనిపిస్తోందన్నారు.ఓటమి ఎరుగని నేతగా 1978 నుండి ఆరు సార్లు ఎమ్మెల్యే గా , నాలుగు సార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన నేతగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.మహానేత ఆశయాలను కోసాగించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## పత్తికొండలో...

**పత్తికొండ టౌన్ ( సూర్య వాస్తవం) :** వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదినం సందర్భంగా మాజీ ఎం.పీ.పీ ఎస్ నాగరత్నమ్మ వైయస్ విగ్రహాని కి పూలమాల వేసి కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువరానివని అయన చేసినటువంటి అనేక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందదాయకమని అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగడు, రామచంద్ర, కారం నాగరాజు,టైలర్ వెంకటేశ్వర రెడ్డి, కే సుంకన్న, మంగలి లింగన్న, అనీఫ్, ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య సూర్యవాస్తవం:**రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ చామకూరి సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రివర్యుల నివాసం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసి అన్నమయ్య జిల్లా రూపురేఖలు మార్చాలన్నారు. ఇందుకోసం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలన్నారు.

## జలవనరులశాఖ మంత్రిని కలసిన ఎమ్మెల్యేలు



**కడప సూర్య వాస్తవం ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రిని నిమ్మల రామానాయుడు తో కడప జిల్లా ఎమ్మెల్యేలు పుత్త చైతన్య రెడ్డి మరియు పుట్ట సుధాకర్ యాదవ్ మరియు నంద్యాల వరదరాజు రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డి పాల్గొని రాజోలి ఆనకట్ట రిజర్వాయర్ గురించి చర్చించడం జరిగినది.

## టీకాలతోనే వ్యాధుల నివారణ



**రాజంపేట సూర్య వాస్తవం :** టీకాలతోనే అంటువ్యాధులను నివారించవచ్చునని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్ రావు తెలియజేశారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత రాబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు విజయభాస్కరరావు మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోసిస్ రోగాలు అంటారని తెలిపారు. సుమారు 250 రకాల వ్యాధులు జంతువుల ద్వారా మనుషులకు సంక్రమిస్తాయని., వీటిలో క్షయ, మెదడువాపు, బ్రుసెల్లోసిస్, ఆంత్రాక్స్, ర్యాబిస్ ముఖ్యమైనవని తెలిపారు. ఫ్రాన్స్ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ 1885 జూలై 6న పిచ్చికుక్క కాటుకు బాలుడికి మొట్టమొదటిసారిగా వ్యాధి నిరోధక టీకా వేశారని, నాటి నుంచి జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 69 పెంపుడు కుక్కలకు తేకాలు వేయడం జరిగిందని, వారం రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్, పశు వైద్యాధికారి డాక్టర్ కే.భాగ్యవతి, జె బి ఓ వరదయ్య, హరిబాబు, భాష, వాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులను రాజులుగా చేయాలని కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని రాఘవరాజపురం వ్యవసాయ రైతులకు ఆమె పొద్దుతిరుగుడు విత్తనాలను మహిళా రైతులకు అందజేశారు. ఈ సందర్భంలో మహిళా రైతులతో మాట్లాడుతూ సబ్సిడీలతో కూడిన విత్తనాలను మందులను ప్రభుత్వం అందజేస్తుందని సద్వినియోగం చేసుకొని రైతులు ఉన్నత స్థాయికి ఎదగాలని ముక్కా వరలక్ష్మి ఆకాంక్షించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా రైతులందరికీ మేలు జరిగే విధంగా సబ్సిడీలు ఇన్పుట్ సబ్సిడీ తదితర వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రైతులను ప్రకటించిందని రైతులు సుఖ సంతోషాలతో గిట్టుబాటు ధరలతో ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రభుత్వం పలు రకాల పథకాలను అందజేస్తున్నదని అన్నారు.




# నటరాజు మెచ్చిన నృత్య గురువు శివ ప్రసాద్

### -వరల్డ్ రికార్డుతో గిన్నిస్ బుక్ లో చోటు





**రాజంపేట సూర్య వాస్తవం :** నటరాజు పరమశివుడు సైతం ఆయన నాట్యం చూసి అబ్బురపడతాడు. చిన్ననాటి నుంచి నాట్యంమే ప్రాణంగా జీవిస్తూ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. ఆయనే వెనిగలపాటి శివప్రసాద్ నాట్యతల ఆయనతోనే అంతరించిపోకూడదన్న సత్సంకల్పంతో 2003లో శివ డాన్స్ అకాడమీ స్థాపించి కూచిపూడి, జానపదం, సినీ నృత్యం, కోలాటం వంటి వివిధ సాంస్కృతిక కళలలో వేలాదిమంది కళాకారులను తయారు చేశారు రాజంపేట మండలంలోనే కాక, ఉమ్మడి జిల్లాలలో పేరుగాంచిన నృత్య గురువులు శివ మాస్టర్ శిష్యులని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన వద్ద శిక్షణ పొందిన అనేకమంది నేడు నిత్య గురువులుగా స్థిరపడి జీవనోపాధి పొందుతున్నారు. రాజంపేట నియోజకవర్గం లోనే మొట్టమొదటిసారిగా డాన్స్ బేబీ డాన్స్ టీవీ షో లో పాల్గొని నాట్యకళలో ప్రతిభ చాటిన ఘనత శివ డాన్స్ అకాడమీకే దక్కుతుంది. ఆయన మండల స్థాయి నుంచి రాష్ట్ర మరియు జాతీయ స్థాయి వరకు చిన్నారులకు నృత్య వేదికను ఇవ్వడమే కాక, ఎన్నో అవార్డులు, సత్కారాలు అందుకుని విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. కాణిపాకం, శ్రీశైలం, హైదరాబాద్, రవీంద్ర భారతి వంటి వివిధ ప్రాంతాలలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి " ఔరా " అనిపించుకున్నారు. 2022 ఫిబ్రవరి 2వ తేదీన కూచిపూడి నృత్య ప్రదర్శనతో వరల్డ్ రికార్డు సాధించి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకున్నారు. నేటికి అలుపెరగక నూనె వారి పల్లెలో తాను స్థాపించిన శివ డ్యాన్స్ అకాడమీ ద్వారా ఎంతోమందిని కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. నృత్యం పట్ల ఆయనకున్న అంకిత భావం, పట్టుదల, కృషి చూసి అనేకమంది పెద్దలు ఆయనకు బాసటగా నిలుస్తున్నారు. పెద్దల సహకారంతో తన అకాడమీ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాజంపేట కీర్తి నిలబెడతానని పెనిగలపాటి శివప్రసాద్ చెప్పుకొస్తున్నారు. ఇలాంటి మహోన్నతమైన నృత్య గురువు రాజంపేట వాసి కావడం గర్వించదగ్గ విషయమని స్థానికులు గర్వంగా చెప్పుకుంటున్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం - ఏపిఓ బి.శైలజా



**చెన్నూరు, సూర్య వాస్తవం:** ఉపాధి హామీ ద్వారా నూరు శాతం సబ్సిడీతో పండ్లతోటల పెంపకం చేపట్టవచ్చు అని చెన్నూరు మండలం ఉపాధి హామీ పథకం ఏపీవో బి శైలజా పేర్కొన్నారు. చెన్నూరులో ఉపాధి హామీ పథకం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ వరకు హార్టికల్చర్ కు ధరఖాస్తు చేసుకోచ్చు అని తెలియజేశారు. 3. 5 ఎకరాలు లేదా అంతకంటే తక్కువ భూమి కలిగిన చిన్న,సన్నకారు రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఆమె తెలిపారు. మామిడి, చీనీ, సన్న నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలు నాటుకొంటే 3 సంవత్సరాల పాటు ప్రభుత్వం ద్వారా నూరు శాతంఉచితంగా నిర్వహణా చార్జీలు చెల్లించడం జరుగుతుంది అన్నారు. రోజా మరియు మల్లె తోటలు నాటుకొన్న రైతులకు రెండు సంవత్సరాల నిర్వహణా చార్జీలు.మునగ తోటలు నాటుకొనే రైతులకు 2 సంవత్సరాల నిర్వహణా చార్జీలు అదే విదంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని మొక్కను పెంచి ఉపాధి హామీలో నాటుకొనే రైతులకు సరఫరా చేసినట్లైతె వారికి 3 నెలల పాటు మొక్కలు పెంచిన చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు,కావున అర్హత, ఆసక్తి గల రైతులకు మండల ఉపాధి హామీ కార్యాలయంలో ఈ క్రింది పత్రాలతో మండల ఉపాధి హామీ ఏపీవో ను లేదా గ్రామ స్థాయిలో క్షేత్ర సహాయకుడు ఎఫ్ ఎసాంకేతిక సహాయకుడు టిఏని సంప్రదించాలని కోరారు,ఉపాధి జాబ్ కార్డ్, భూమి పట్టాదారు పాసుపుస్తకం నకలు, వన్ బి,సన్నా ,చిన్నకారు రైతు పత్రం జాబ్ కార్డ్ లో ఉన్నవారి ఆధార్ కార్డ్ జిరాక్స్ కాఫీలు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని చెన్నూరు మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మంత్రిని కలిసిన ఆసియా ఒలంపిక్ ఛాంపియన్ శ్రీ లక్ష్మీ

**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి కాలనీలోని మంత్రి కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి తను సాధించిన మెడల్స్ గురించి మంత్రికి వివరించారు.






## ఉచిత ఇసుకను ప్రారంభించిన సుగవాసి

**సిద్దవటం సూర్య వాస్తవం:** సిద్ధవటం మండలం జ్యోతి ఇసుక డంపింగ్ యార్డ్ నుంచి ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సోమవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేల రూపాయలు పెట్టి కొన్న ఇసుకను ఇవాళ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గృహ నిర్మాణాలు ఇక ఊపందుకుంటాయన్నారు. అందరికీ ఇసుకను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలందరికీ రేట్లు తగ్గించి వినియోగదారులకు ఇసుకను అందుబాటులో తెచ్చామన్నారు. గత ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులో లేకుండా పోయిందని గ్రామాల్లో ఉండే ప్రజలకు కూడా వారి సొంత అవసరాలు కూడా ఇసుక దొరకని పరిస్థితిని ఇప్పుడు పూర్తిగా ఆ వ్యవస్థ రద్దు చేసి గృహ అవసరాలకు గ్రామంలో ఉండే వారికి ఉచితంగా ఎటువంటి రుసుము లేకుండా తీసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురాషావలి, ఎస్సై పెద్ద ఓబన్న, ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు, ఇంచార్జ్ ఈఓపిఆర్డీ లక్ష్మీ నరసయ్య మండల తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
మంగళవారం
9 జూలై 2024



## కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** పోరుమామిళ్ల మండల జనసేన నాయకులు కడప జిల్లా నూతన కలెక్టర్ లోతేటి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పోరుమామిళ్ల మండలం నాయకులు బసవి రమేష్, నందకిషోర్, మందేపల్లి లక్ష్మణ్, సిద్దు పాల్గొన్నారు.

## కడప ఇంచార్జి ఆర్డీవోగా జె. వెంకటపతి



**కడప, సూర్య వాస్తవం:** జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఉత్తర్వుల మేరకు నేషనల్ హై వే నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న జె.వెంకరపతిని కడప ఇంచార్జి ఆర్డీఓగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్భంగా సోమవారం కడప ఇంచార్జి ఆర్డీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## శివోహం సేవలు ప్రశంసనీయం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయమని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా మురుకూటి సూర్యనారాయణ రెడ్డి ట్రస్ట్ ఛైర్మన్, శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి 50వ వివాహ మహోత్సవం, 75వ జన్మదినం సందర్భంగా ఆయన సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రంగస్థలం పద్య పోటీలలో ప్రొద్దుటూరు కళాకారునికి తృతీయ బహుమతి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్రస్థాయి రంగస్థలం పద్య పోటీలలో ప్రొద్దుటూరు కళాకారునికి తృతీయ బహుమతి సాధించారు. పట్టణానికి చెందిన శ్రీ వెంకట సాయి వెలుగు కళాకారుల సొసైటీ ఆధ్వర్యంలో కళాపోషకులు బండారు రఘురామయ్య బండారు సూర్యనారాయణ సహకారంతో స్థానిక శివాలయంలో సోమవారం రాష్ట్రస్థాయి రంగస్థలం పద్య పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 57 మంది మధ్య కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 54 మంది పద్య కళాకారులు పోటీలలో పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో కడపకు చెందిన కె.వి.రావు ప్రథమ బహుమతి పొందగా ద్వితీయ బహుమతి మైదుకూరుకు చెందిన గజ్జ ఓబులేసు తృతీయ బహుమతి ప్రొద్దుటూరు కి చెందిన పిసి గంగయ్య అందుకున్నారన్నారు. ఆనాటి కలలు సంస్కృతి నేటి తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో కళాపోషకులు బండారు రఘురామయ్య బండారు సూర్యనారాయణ లో ఈ పోటీలకు సహకరించారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ విజేతకు 3000 ద్వితీయ విజేతకు 2000 తృతీయ విజేతకు వెయ్యి రూపాయలు అలాగే 17 మంది మధ్య కళాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, ఆలయ ఈవో శంకర్ బాలాజీ, నారాయణ, హార్మోనిస్టు కృష్ణమూర్తి, లక్ష్మయ్య, శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురికూటి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలి

### - ప్రత్యేక డ్రైవ్‌గా క్యాంపెయిన్ చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, సూర్య వాస్తవం:** జిల్లాలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని, ప్రత్యేక డ్రైవ్ గా క్యాంపెయిన్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ప్లాంటేషన్, ఎన్ఆర్ఈజిఎస్, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, కోర్టు కేసులు, రెడ్ క్రాస్ మెంబర్ షిప్, పదవీ విరమణ కార్యక్రమం, ఎస్సీ, ఎస్టీ ప్రివెన్సెస్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాంటేషన్ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో 10 లక్షలకు పైగా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 6 వేల ప్లాంటేషన్ చేయడం జరిగిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ప్లాంటేషన్ కోసం ఆప్ సిద్ధం చేయాలని, ప్రత్యేక డ్రైవ్ లాగా విస్తృతంగా క్యాంపెయిన్ చేయాలన్నారు. ఉపాధి హామీ కింద 40,000 మొక్కలకు, 9,000 ఎకరాల హార్టికల్చర్ ప్లాంటేషన్ కి అనుమతి ఇచ్చామని, ఇంకా ప్రతిపాదనల దశలో ఉందని, వేగంగా పనులు చేపట్టి వచ్చేవారంలోగా పనులు పురోగతిలోకి తీసుకురావాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ కి సంబంధించి కేటాయించిన లక్ష్యం వచ్చే వారంలోగా 100 శాతం పూర్తి చేయాలన్నారు. అర్బన్ ప్రాంతానికి సంబంధించి నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా నోడల్ అధికారిగా జడ్పి సిఈఓ మొక్కల పెంపకాన్ని మానిటర్ చేయాలన్నారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా, మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలను జరుపుకోవాలన్నారు. – ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, ఎస్డిసి శిరీష, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజారావు, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఈఓ వరలక్ష్మి, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిటిసి వీర్రాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఎల్డిఎం నర్సింగ్ రావు, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, డీఎస్ఓ శోభారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, సర్వే ఏడి రూప్ల నాయక్, చేనేత జౌళి శాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడీ చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారి స్వర్గీయ ఇలియాజ్ సేట్ పుస్తక సావనీర్ ఆవిష్కరణ



**హిందూపురం టౌన్, (సూర్య వాస్తవం)** హిందూ పురం పట్టణం లోని జీవిఎస్ ప్యాలెస్ లో రిటైర్డ్ ఎస్పీ మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.. ఇలియాజ్ సేట్ జ్ఞాపకార్థం నింకంపల్లి జామియా మసీదు ముతవల్లీషేక్ అంజద్ ఆధ్వర్యంలో సామాజిక సేవకుడు కల్లూరు ఉమర్ ఫారూక్ ఖాన్ ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడి అధ్యక్షతన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది ముఖ్య అతిథి గా బెంగళూరు విద్యావేత్త హుదా డిగ్రీ కాలేజీ కాలేజీ ప్రిన్స్ పల్ డాక్టర్ బీ.మునీర్ అహ్మద్ విశిష్ట అతిథి గా పాల్గొన్నారు ముఖ్య అతిథి గా సేట్ మసీదు ముతవల్లీ అబూబకర్ సిద్దీక్ సేట్ పాల్గొన్నారు అతిథులు మాట్లాడుతూ స్వర్గీయ రిటైర్డ్ ఎస్పీ మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఇలియాజ్ సేట్ నిజాయతీ గల అధికారిగా దేశ వ్యాప్తంగా సేవలు అందించారని ప్రెసిడెంట్ మెడల్ తో పాటు ఉత్తమ పోలీస్ అధికారిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి. వై యెస్ రాజశేఖర్ రెడ్డి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులతో పురస్కారాలు ఉత్తమ పోలీస్ మెడల్ సాధించారని ఉత్తమ సేవలు నిజాయతీకి మారుపేరు స్వర్గీయ ఇలియాజ్ సేట్ అని కొనియాడారు రాబోవు కాలం లో ఆయన పేరిట విద్యార్థుల కు పురస్కారాలు ఏర్పాటు చేస్తామని ఉమర్ ఫారూక్ ఖాన్ అన్నారు ఈ పుస్తక సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఇలియాజ్ సేట్ సిద్దీక్ సేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుభాన్ సేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ వహీద్ సాబ్ కుటుంబసభ్యులు ఆడిటర్ హిదాయత్.లతీఫ్ సేట్. అజీజ్ సేట్. అర్షద్.తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. అందిన అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా నూరు శాతం పరిష్కరించాలి. జిల్లావ్యాప్తంగా మండల, డివిజన్ స్థాయిలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.

## జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోండి

### - ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్

**అనంతపురం (సూర్య వాస్తవం):** అనంతపురం జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉచిత విద్య పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే)జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు తమ అక్రిడేషన్ జిరాక్స్‌తో పాటు విద్యార్థి ఆధార్ కార్డు, స్కూల్ పేరు తదితర వివరాలతో ఏపీయూడబ్ల్యూజే నేతలను కలిసి దరఖాస్తు అందజేయాలని కోరారు. ఈనెల 15వ తేదీలోగా జర్నలిస్టుల పిల్లల వివరాలు స్థానికంగా ఉన్న యూనియన్ నేతలకు అందజేయాలని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం – మల్లికార్జున శర్మ, విశాలాంధ్ర రిపోర్టర్, తాడిపత్రి – రంగనాయకులు హెచ్ఎంటీవీ, రిపోర్టర్, గుంతకల్ – మహమ్మద్ రఫీ, ఆంధ్రజ్యోతి ఇన్చార్జి, ఉరవకొండ – రమేష్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్, కళ్యాణదుర్గం – లింగాప్రసాద్, వెటరన్ జర్నలిస్ట్, రాయదుర్గం – కమలాక్షుడు,వార్త ఇన్చార్జి, సింగనమల రాప్తాడు నియోజక వర్గాల రిపోర్టర్లు అనంతపురం నేతలను సంప్రదించగలరనీ వారు తెలిపారు

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## భవన నిర్మాణ కార్మికుల హర్షం





**అమరావతి, ప్రత్యేక ప్రతినిధి:** భవన నిర్మాణ మరియు సంబంధిత రంగాల్లో. గత వైసిపి ప్రభుత్వంతో. జగన్ యొక్క. స్వలాభం కోసం. సిమెంటు మరియు ఇసుక ధరలు విపరీతంగా పెంచడం వల్ల నిర్మాణరంగం కుదేలైంది. గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఆంధ్ర ఊపిరి పీల్చుకో. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి తొలి మెట్టు ఉచిత ఇసుక. పేద బడుగు బలహీన వర్గాలు దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతి వారి సొంత ఇంటి కల నెరవేరటానికి అతి ముఖ్యమైన ఇసుక ఉచితంగా లభిస్తుంది. భవన నిర్మాణ వ్యయం గణనీయంగా తగ్గుతుంది. పేద మరియు మధ్యతరగతి వారి సొంత ఇంటి కల నెరవేరుతుంది. అయితే భవన నిర్మాణ రంగంకు సంబంధించి క్రింద తెలుపబడిన అనుయాయ రంగాలు కూడా ఆర్థికంగా పుంజుకుంటాయి. భవన నిర్మాణ కార్మికులు. నిర్మాణ సామాగ్రి రవాణా కార్మికులు(తోపుడు బండి నుండి. లారీల వరకు). సిమెంటు, స్టీలు వ్యాపారస్తులు. కలప వ్యాపారస్తులు మరియు వడ్రంగి కార్మికులు. ఎలక్ట్రికల్ సామాగ్రి వ్యాపారస్తులు మరియు ఎలక్ట్రీషియన్స్. పెయింట్స్ వ్యాపారస్తులు మరియు పెయింటర్స్. టైల్స్ వ్యాపారస్తులు మరియు టైల్స్ లేయింగ్ కార్మికులు. ప్లంబింగ్ కార్మికులు. గత ఐదు సంవత్సరాలుగా ఆర్థికంగా స్తంభించిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు నడవడానికి తొలిమెట్టు ఉచిత ఇసుక.

## చక్కెర తలనీలాల వేలం

**నార్పల సూర్య వాస్తవం:** మతసామరస్యానికి ప్రతికైనటువంటి గూగూడు దేవస్థానంకు భక్తులు సమర్పించే తలనిలాల,భక్తులు స్వామివారికి సమర్పించిన చెక్కెర వేలంపాట ద్వారా దేవస్థానం26.79 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకేతపురం శోభారాణి తెలిపారు.ఇప్పటి బ్రహ్మోత్సవాల నుంచి వచ్చే బ్రహ్మోత్సవాల వరకు తలనీలాల ప్రోగు చేసుకొనడానికి హక్కు పొందడానికి దేవస్థానం ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో పొద్దుటూరుకు చెందిన శ్రీనివాసులు 25 లక్షల 65 వేల రూపాయలకు వేలం పాట దక్కించుకున్నాడు.అదేవిధంగా చెక్కెర కిలో 32 రూపాయల చొప్పున 3891కిలోలకుగాను 1లక్ష 24వేల 512 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారిని శోభ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు హుస్సేనప్ప, ఆంజనేయస్వామి అర్చకులు గోపాలస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండలం నందు వైసిపి నాయకులు సోమవారం రాజా వీధిలో కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ కుమార్ రాజా,మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు . అలాగే గత ఎన్నికల్లో పార్టీ కోసం శ్రమించిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి జగనన్న అభిమానులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తల మీద జరుగుతున్న అరాచకలను ఖండించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని భారీ కేకును కత్తిరించి పంచిపెట్టారు. అలాగే గత ఎన్నికల్లో పార్టీ కోసం శ్రమించిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి జగనన్న అభిమానులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.పార్టీ నాయకులు కార్యకర్తల మీద జరుగుతున్న అరాచకలను ఖండించి అందరికీ మేమున్నానని భరోసానిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జడ్పిటిసి సోమశేఖర్, నాయకులు ప్రవీణ్ రెడ్డి,శరత్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గోవిందస్వామి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ కామరాజు, యువత ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మహేంద్ర, తుంబకుప్పం మంజు నాథ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర, ఎంపిటిసిలు సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామకుప్పంలో...

**రామకుప్పం సూర్య వాస్తవం:** రామకుప్పం మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్ వద్ద సోమవారం వైయస్ఆర్సీపీ శ్రేణులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించి వైయస్సార్ విగ్రహానికి పూలుమాలులు వేసినివాళులు అర్పించారు. పేద బడుగు బహినీత వర్గ అభ్యున్నతికి వైయస్సార్ ఎంతో తోడు అందించారని వైయస్సార్ సిపి నాయకులు పేర్కొన్నారు. వైయస్సార్ అమర్ హై అంటూ నిదానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, ఆనందప్ప, సికందర్, ఎంపీటీసీ తజుముల్ భాష, సుగుణప్ప, నారాయణస్వామి, యశ్వంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ గని, ఖాదర్ భాష, సుధాకర్, వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ప్రభుత్వ ఆసుపత్రి నందు. పాలు. బ్రడ్లు పంపిణీ చేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నటికీ మరుపు రాని మహనీయుడు పార్టీలకతీతంగా ప్రజాసేవ చేసినటువంటి రాజశేఖర్ రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ఎందుకంటే పేదవాడి కష్టాలను తెలుసుకొని ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ రైతుల కోసం.ఉచిత విద్యుత్. అనేక పథకాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు రాష్ట్రంలో కేంద్రంలో నాయకులతో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం. ఏదైనా కావాలంటే సమన్వయంతో పనిచేసి ఢిల్లీ పెద్దలను రాష్ట్రానికి రప్పించిన.ఏకైక నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏది ఏమైనా మహనీయుడు సేవలు మరువరానివి



అనంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. పట్టణ కన్వీనర్ జోడే కుమార్. కొండాపురం సునీల్ రెడ్డి.సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి నరసింహ రామ్మోహన్ రెడ్డి. ఆవుల నాగేశ్వరెడ్డి. ఈశ్వర్ రెడ్డి బొట్టు రామచంద్ర చుక్కల సూరి ఉమేష్. సాకే ఓబ్లేష్ పార్వతీశ్వర్ రెడ్డి పెద్దకాల వినోద్ శివ రాథోడ్ సురేంద్ర. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం "స్టూడెంట్ కిట్ " ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తుందన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసారంటే దానికి ఆయన చదివిన చదివే కారణమన్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి సిఎం అయ్యారంటే దానికి కారణం ఆయన చదివిన చదువే అన్నారు. పాఠశాలలను అభివృద్ధిని చేయడం తనకు చాలా ఇష్టమన్నారు. 2014లోనే జెడ్పి పాఠశాలలను నాడు-నేడు కింద అభివృద్ధి చేసామన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు



పరిష్కరిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేతలు రాజ్ కుమార్, దాము, డాక్టర్ వెంకటేష్, జాకీర్, కౌన్సిలర్ సోము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో భద్రతా చర్యలను పటిష్టం చేయాలి

### -జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశంలో.. కలెక్టర్ శివశంకర్ లోతేటి

**కడప సూర్య వాస్తవం** పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ, సంబందిత శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్ కేటగిరీ లో ఉన్న పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రత




కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, పరిశ్రమలాసాక్ జెడ్ఎం (టెక్) శ్రీనివాస మూర్తి, జీఎం జయలక్ష్మి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, ఇండియా సిమెంట్స్, భారతి సిమెంట్స్, దాల్మియా, జువారి సిమెంట్స్ తదితర పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇసుక డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన బద్వేల్ ఆర్డీఓ

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** పోరుమామిళ్ల పట్టణంలోని సీతారాంపురం రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఇసుక డంపింగ్ యార్డ్ ను బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నుండి ఇసుక అక్రమంగా రవాణా కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో పోరుమామిళ్ల పట్టణానికి బద్వేల్ ఆర్డీవో వచ్చారని తెలుసుకొని, కొందరు రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. గాజుల పల్లె రమాదేవి, జయరామిరెడ్డి, దాది బోయిన కేశమ్మ, వెంకటసుబ్బయ్యలు సర్వే నెంబర్ 16 11 /1లో ఉన్న తమ భూమిని అక్రమార్కులు ఆక్రమిం చుకొని తమని బెదిరిస్తున్నారని మాకు న్యాయం చేయాలంటూ అర్జీలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎమ్మార్వో శిరీష, ఎండిఓ వరప్రసాద్,ఎస్సైతిమోతిపాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో పుషగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ సిద్దార్థ కౌషల్

## అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సచివాలయ సెక్రెటరీపై చర్యకు డిమాండ్



**ఖాజీపేట సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలం నాగసాని పల్లెలో గ్రామ సచివాలయ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న సిద్ధం.పుల్లయ్య అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు అనంతరం కడప కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లా ఖాజీపేట మండలం నాగసాని పల్లెలో గ్రామ సచివాలయం సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న అప్పుడు స్పోర్ట్స్ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న పట్టు పోగుల గురునాథం అకౌంటుకు నాలుగు దఫాలుగా 66,000 పంపారన్నారు అలాగే సిద్ధం పుల్లయ్యను అప్పనపల్లెకు సచివాలయ కార్యదర్శి గా డిప్యుటేషన్ మీద వెళ్లారని ఏప్రిల్ 4వ తేదీ డిప్యూటేషన్ క్యాన్సిల్ అయిన తర్వాత దాదాపుగా 11 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులు ఇతరులకు ట్రాన్ఫర్ చేశారని సిద్ధం.పుల్లయ్య అవినీతిలో ఖాజీపేట ఎంపీడీవో హస్తం తప్పక ఉంటుందని వీటి పైన తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**సిద్ధవటం సూర్య వాస్తవం:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దవటం మండలం లోని భాకరాపేట మూడురోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాలభిషేకం గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్కు కట్ చేసి జోహార్ వైఎస్ఆర్, జై జగన్ అంటు నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి వలిచాన్, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, వైఎస్ఆర్ సీపీ మండల ప్రతినిధి ఉపాసి వెంకట రమణారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మండల పత్రా సంఘం నాయకులు కాడే వెంకట రమణ, క్రిష్ణారెడ్డి, కనకాల నరసింహారావు, గంగన్న, ముసలి శ్రీనివాసులరెడ్డి, పాలకొండారెడ్డి, నేకనాపురం ఎల్లారెడ్డి, కొత్తమద్ది దిలీప్, టి. వెంకటసుబ్బారెడ్డి, వెంకట్, ప్రదీప్, జి. ఎల్లారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, కాడే రమణయ్య, పిడుగు సుబ్బారెడ్డి, మాచనూరు వెంకటసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుష్ఠు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాను కుష్ఠు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరియు కుష్ఠు వ్యాధులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యాన్ని నివారణకు సహకరించాలనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జులై 18వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు కుష్ఠు వ్యాధులను గుర్తించే కార్యక్రమం (లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ - 2024) జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారణకు సహకరించాలన్నారు. ఎం.డి.టి చికిత్సతో కుష్ఠు వ్యాధి పూర్తిగా నయమవుతుందని, ఈ ఎం.డి.టి చికిత్స ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభ్యం అవుతుందన్నారు. ప్రారంభ దశలోనే కుష్ఠు వ్యాధి నిర్ధారణ, సకాల చికిత్స ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులే కుష్ఠు వ్యాధి నిపుణులని, అవసరమైనప్పుడు సంప్రదించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మనసులోని భయాలను వీడాలని, ఎం.డి.టి చికిత్సతో శరీరం నుంచి కుష్ఠు వ్యాధిని తొలగించవచ్చన్నారు. కుష్ఠు వ్యాధి వివక్షత మరియు బహిష్కరణను వ్యతిరేకించాలని, వైకల్యాన్ని అధిగమించేందుకు జాతి మొత్తం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

**సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించాలి :**

సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించడం జరుగుతోందని, ఉత్తమ రక్షణతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చన్నారు. తీవ్ర జ్వరం, తలనొప్పి, కీళ్లు మరియు కండరాల నొప్పి, వికారం, చర్మంపై దద్దుర్లు, అలసట మొదలగు లక్షణాలు కలిగి ఉంటే డెంగ్యూ వ్యాధి కావచ్చని, వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రజలకు సేవ చేయడం దైవ నిర్ణయంగా భావిస్తున్నా...

## - చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావ్

**కుప్పం, సూర్య వాస్తవం :** కుప్పం ప్రజలకు సేవ చేయడం దైవ నిర్ణయంగా భావిస్తున్నానని చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావ్ అన్నారు.సోమవారం ఆయన కుప్పం లో కూటమి నేతలు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలలో ఉన్న ఇచ్చిన మాట తప్పని మంచిగుణం తనను ఆకట్టుకుందని అన్నారు. పార్టీలు మారినా ప్రభుత్వాలు మారినా కుప్పం ప్రజలు మాట మాత్రం మార్చరని మాట ఇచ్చారంటే దానిని ప్రాణంగా భావిస్తారని తెలుసుకున్నానన్నారు. అందుకే ఎంపీగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా తను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతకుమునుపు కుప్పం వెళ్తున్న ఎంపీ దగ్గుమళ్ల దృష్టికి తమ శాంతిపురం మండలంలోని సమస్యలను ఎమ్మార్పీఎస్, దళిత ఉద్యమకారులు తీసుకొచ్చారు. వారి సమస్యలకు తక్షణమే పరిష్కారం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. చిత్తూరు ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించిన కుప్పం ప్రజలను కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ను ఎమ్మార్పీఎస్ దళిత ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం పలు అంశాలను, సమస్యలను,ఎంఎస్ పి నాయకుడు దేవరాజ్ మాదిగ ఎంపీ దృష్టికి తీసుకురావడంతో ఎంపీ తక్షణమే సానుకూలంగా స్పందించి వెళుతున్న దారిలోనే బిఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం కడపల్లి వద్ద ఉన్న బిఆర్



అంబేద్కర్ గురుకుల పాఠశాల దారి సమస్యను, అలాగే హిందీ ఉపాధ్యాయుల మీద పాము కాటు విషయాన్ని ఆరా తీశారు. అనంతరం అక్కడే నిలబడి ఉన్న రోడ్లను పరిశీలించి విచారం వ్యక్తం చేస్తూ తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని పసిపిల్లలకు న్యాయం చేసే విధంగా అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే శాంతిపురం మండలం దళితులు, మూడు మండలాల్లోనూ అంబేద్కర్ భవనాలు, రామాపురం తాగునీటి సమస్య, శాంతిపురం లో అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఆర్థిక సహకారం,స్మశాన వాటికలు ఇలా ఎన్నో రకాల సమస్యలను ఆయనకు చెప్పడంతో అన్నిటికీ పరిష్కార మార్గం ఖచ్చితంగా చూపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు దేవరాజు మాదిగ, రామకుప్పం మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు గోవిందప్ప మాదిగ, దళిత ఉద్యమకారుడు ఎన్ .బాల చంద్రబాబు ఇతర సంబంధిత శాఖ నాయకులు పాల్గొన్నారు.

## పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు ఘన స్వాగతం పలికిన మల్లెల కుటుంబ సభ్యులు

**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** శ్రీ కాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ రాజంపేట మాజీ కౌన్సిలర్ మల్లెల సుబ్బరాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెల శ్రీవాణి తమ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా, మల్లెల కుటుంబ సభ్యులు, టిడిపి జనసేన కార్యకర్తలు ఎమ్మెల్యే కి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మొదటిసారిగా జనసేన తరపున ఎమ్మెల్యేగా గెలిచిన నిమ్మక జయకృష్ణ ని మల్లెల సుబ్బరాయుడు, శ్రీవాణి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాగా సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు మౌలా ,నాజిర్ ఖాన్,రామా శ్రీనివాసులు రెడ్డి రాణి, టిడిపి కార్యకర్తలు తుపాకుల గోపి, ఆనంద్, గంగయ్య, రమేష్, ఈశ్వర్, బాబు, నాగరాజా, చరణ్ రాజశేఖర్ మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు



చెన్నె కొత్తపల్లి (సూర్య వాస్తవం): మండల కేంద్రంలో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన చెన్నేకొత్తపల్లి మండల వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు.ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లిలో ఉన్నటువంటి వై యస్ ఆర్ విగ్రహానికి పాలాభిషేకం మరియు పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు అనంతరం స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు మరియు పండ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి,ఎంపీపీ మజ్జిగ అంజలి, కదిరి రామకృష్ణరెడ్డి, ప్యాదిండి నరసింహారెడ్డి,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు తొలగింపు




ఖాజీపేట సూర్య వాస్తవం:జనసేన నాయకులు మరియు భూమాయపల్లె సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఖాజీపేట మండలం, భూమాయపల్లె పంచాయతీ ముత్తులూరుపాడు గ్రామ సచివాలయం కు వున్న మాజీ ముఖ్యమంత్రి చిత్ర పటాలను తొలగించి ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు గారి చిత్ర పటం మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను గ్రామజనసేన నాయకులు సర్పంచ్ కలసి సచివాలయం లో అమర్చారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ కొంగణి.వెంకట సుబ్బయ్య జనసేన నాయకులు గోగు.లక్ష్మీ భరత్ వెంకట సుబ్బయ్య నాగెళ్ల ఆంజినేయులు గంగల వాడెల్లగారి ప్రసాద్గం గల రవి జి.టి వినోద్ రమణ, గంగల సుమంత్ పొలతల.మల్లి సనా సుధాకర్, గంగాధర్, గణేష్, కళ్యాణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## 133 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి పిటీషన్ ను లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం నాడు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ 133 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత- ఆకేపాటి సుధాకర్ రెడ్డి

రాజంపేట సూర్య వాస్తవం :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ చైతన్య ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. సోమవారం ఆర్.ఎస్ రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ఆర్ట్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం, మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. చెట్టు లేనిదే మనిషి మనుగడ అసాధ్యమని పేర్కొన్నారు. ప్రాణవాయువు మొక్కల ద్వారానే అందుతుందని, చెట్లు నరకడం వలన కరువు కాటకాలు సంభవించి తీవ్ర విపత్తులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరిబాయి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనం గుండెల్లో...చెరగని ముద్ర 'వైఎస్ఆర్'


**-రాజన్న పేరులోనే ఉట్టిపడే రాజసం**

**-చిరుదరహాసం.. మడమతిప్పని గుణం**

**దేశ, రాష్ట్ర చరిత్రలో వైఎస్ఆర్ పేరు ఒక బ్రాండ్. ముఖ్యంగా తెలుగు ప్రజలు మరిచిపోలేని పేరు. జనం గుండెల్లో ఆయనది చెరగని స్థానం. రాజన్న పేరులోనే కాదు.. మ్యానరిజంలోనూ రాజసం. అన్నివేళలా ఆకట్టుకునే చిరుదరహాసం.. మడమతిప్పని గుణం.. ఎవరికైనా ఎదురెళ్లే మొండి ధైర్యం. సాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే తత్వం. జనంలోంచి వచ్చిన మాస్ లీడర్. శత్రువును సైతం ఆప్యాయంగా పలకరించే అరుదైన నేత. ప్రజలకు దూరమై 15 ఏళ్లు అవుతున్నా.. కళ్లముందు కదలాడే రూపం వెనుకున్న జ్ఞాపకాలు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.**

కడప బ్యూరో సూర్య వాస్తవం

ఓటమెరుగని నేత వైఎస్ఆర్. సేవకుడిగా నిలిచిన అరుదైన పాలకుడు. తెలుగు రాజకీయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే పేరు. వరుసగా కాంగ్రెస్ ను ఉమ్మడి ఏపీలో అధికారంలోకి తెచ్చిన నాయకుడు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం దక్కేలా చేసారు. 1949, జులై 8.. వైఎస్ఆర్ పుట్టిన రోజు. నాటి కడప జిల్లా పులివెందులలో రాజారెడ్డి, జయమ్మ దంపతులకు కుమారుడు వైఎస్ విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై వైఎస్సార్ ఆసక్తి పెంచుకున్నారు. మెడిసిన్ పూర్తి చేసి వైద్య వృత్తిని స్వీకరించారు. రూపాయికే వైద్య సేవలందించి రూపాయి డాక్టర్గా పేరుపొందారు. అనంతరం రాజకీయరంగ ప్రవేశం చేసి ఓటమెరుగని నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. యువజన నేతగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 6 సార్లు ఎమ్మెల్యేగా 4 సార్లు లోక్సభ సభ్యుడిగా మొత్తం 10 సార్లు ఎన్నికైన ఓటమి ఎరుగని యోధుడు నిలిచారు. 2004లో మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. 2009 ఎన్నికల్లో టీడీపీ, టీఆర్ఎస్, కమ్యూనిస్టులు కలిసి మహా కూటమి పేరుతో పోటీ చేసినా, మరో వైపు మెగాస్టార్ చిరంజీవి



ప్రజారాజ్యం పార్టీ పెట్టి కాంగ్రెస్కు అండగా ఉన్న కాపుల ఓట్లు కొల్లగొట్టినా ఒంటరిగా కాంగ్రెస్ ను ఎన్నికల గోదాలో ముందుండి నడిపి మరల రెండవసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. హైదరాబాద్ మహానగరంగా అభివృద్ధి చేశారు. శంషాబాద్ ఎయిర్పోర్టు, పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ హైవే, బయోటెక్నాలజీ పార్క్, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, టాటా అడ్వాన్స్ సిస్టమ్స్, క్వెజెన్ టెక్నాలజీస్ వంటి అనేక ప్రాజెక్టులు వైఎస్ హయాంలోనే ప్రారంభమయ్యాయి. జనం గుండెల్లోనే ఆరోగ్యశ్రీ ప్రదాతగా, ఫీజు రియంబర్స్మెంట్ సృష్టికర్తగా, కొన్ని లక్షల మందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారుచేసిన సంక్షేమ సారధి డాక్టర్ వైఎస్ఆర్. అయితే, రెండోసారి కేవలం సీఎం అయిన మూడు నెలలకే సెప్టెంబర్ 2న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ ఊహించని రీతిలో హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందారు. విధి ఆయన్ని భౌతికంగా దూరం చేసిందే కానీ.. జనం గుండెల నుంచి దూరంగా తీసుకుపోలేకపోయింది. అందుకే.. ఆయన జనం నుంచి దూరమై పుష్కరకాలం దాటినా.. ఆ చిరునవ్వు చేసిన సంతకం మాత్రం ఇంకా జనం జ్ఞాపకాల్లో చెక్కు చెదరలేదు. ఆయనపై ఉన్న అభిమానం ఇసుమంతైనా తగ్గలేదు. ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయే అరుదైన నాయకత్వం వైఎస్సార్ సొంతం. వైఎస్సార్ జన్మదినం వేళ అందరూ గుర్తు చేసుకుంటూ నివాళి అర్పిస్తున్నారు.

## మరపురాని మహానేత వైఎస్ఆర్



కుప్పం/ శాంతిపురం, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ 75వ జయంతి వేడుకలను కుప్పం నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కుప్పంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ఎత్తున ఘనంగా నివాళు లర్పించారు. ఆయన జయంతి సందర్భంగా 75 కేజీల కేకును కట్ చేసి పేదలకు కార్యకర్తలకు పంచిపెట్టారు. శాంతిపురం మండలంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నేతలు భారీ ఎత్తున



పూలమాలలు వేసి పెద్ద కేకును కట్ చేసి పంచిపెట్టారు. కుప్పం నియోజకవర్గం లో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఊరూరా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎస్. శ్రీనివాసులు, ఎంపీపీ కె వసుంధర కోదండ రెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండ పాణి, ఆ పార్టీ నేతలు సీనియర్ నేత రెస్కో అధ్యక్షులు జే.చక్రపాణి రెడ్డి, వైస్ ఎంపీపీలు, టీవీ పట్టాభి, సరస్వతి రమేష్, నేతలు వి. పెద్దన్న,చెంగప్ప, శాంతిపురం, రామకుప్పం, గుడిపల్లి, కుప్పం, మండలాల జడ్పిటీసిలు, పార్టీ అధ్యక్షులు, వివిధ శాఖల మాజీ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు

మైదుకూరు సూర్య వాస్తవం: కడప జిల్లాకు నూతనంగా భాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, మాజీస్ట్రేట్ లోతేటి శివశంకర్ గారితో మర్యాదపూర్వక భేటీజనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి తరఫున స్వాగతం పలుకుతూ మైదుకూరు నియోజకవర్గంలోని అత్యంత ప్రధాన సమస్యలను ప్రస్థావిస్తూ పరిచయం చేసుకున్న జనసేన సీనియర్ నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తిజనసేన సైనికులం అనగానే సాదర స్వాగతం పలుకుతూ ఆయన స్పందించిన తీరు నిజంగా ముచ్చట గొలిపింది.ఆయన స్థాయి అధికారి మమ్మల్ని ఆప్యాయంగా పలకరించి కలెక్టర్ స్పందించిన తీరు అద్భుతం.నిజాయతి గల ప్రజా సమస్యలను ఏ సమయంలోనైనా తన దృష్టికి తీసుకురమ్మని భరోసా ఇవ్వడం జరిగింది.



## వ్యవసాయ అధికారులు తనిఖీలు

ఖాజీపేట సూర్య వాస్తవం: మండల కేంద్రమైన ఖాజీపేట లో శ్రీ లక్ష్మి గణేష్ ట్రేడర్స్ ఎరువుల దుకాణం నందు సోమవారం రోజున జిల్లా వ్యవసాయ శాఖ నుండి వ్యవసాయ అధికారులు కె.యం.ఇ. ప్రసాద్ రెడ్డి ఏ.డి.ఏ ఎస్.టి.ఎల్ (తిరుపతి) ఎస్.గోవర్ధన్ మరియు ఖాజీపేట మండల వ్యవసాయ ధికారి యం.నాగార్జున ఆధ్వర్యం లో ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు అనంతరం తనికిలో భాగంగా రికార్డుల్లో తగిన సమాచారం అప్డేట్ చెయనందున సంబంధిత అధికారులు అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.









వైఎస్ జయంతి సభలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
2029లో ఏపీలో షర్మిల సీఎం అవుతుంది-సీఎం రేవంత్
కార్యకర్తల త్యాగం, షర్మిల పోరాటం ఊరికే పోదు-రేవంత్
2029లో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారు-సీఎం రేవంత్
ఏపీలో బీజేపీ అధికారంలో ఉంది
బీజేపీ అంటే బాబు..జగన్..పవన్-సీఎం రేవంత్
చంద్రబాబు, జగన్, పవన్.. మోదీ పక్షమే
ప్రజల పక్షాన పోరాడబోయేది షర్మిల మాత్రమే-రేవంత్
కడపలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని వార్తలొస్తున్నాయి
కడపలో ఊరూరు తిరిగే బాధ్యత నేను తీసుకుంటా-రేవంత్
వైఎస్ పేరుతో వ్యాపారం చేసేవాళ్లు వారసులు కాదు
ప్రజల కోసం పోరాడేవాళ్లే వైఎస్ వారసులు-సీఎం రేవంత్



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
మంగళవారం
9 జులై 2024





ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, విజయమ్మ, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు

# ఇడుపులపాయలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కడప సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనతో పాటు వైయస్ విజయమ్మ , వైయస్ భారతి పలువురు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.అలాగే వైయస్సార్ జయంతి సందర్భంగా ఘాటు వద్ద తండ్రికి ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ షర్మిలారెడ్డి ఘన నివాళి అర్పించారు.. ఆమెతోపాటు నివాళులర్పించిన వారిలో తల్లి వైయస్ విజయమ్మ, భర్త అనిల్, కుమారుడు రాజారెడ్డి, కోడలు ప్రియ, కూతురు అంజలి, కాంగ్రెస్ పార్టీ ఏపీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పులివెందుల ఇన్చార్జ్ ధృవకుమార్ రెడ్డి, రాయచోటి ఇన్చార్జ్ అల్లాబకష్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సలావుద్దీన్, బద్వేల్ ఇంచార్జ్ విజయ జ్యోతి ఇతర ముఖ్య కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# 'సూర్య వాస్తవం' దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

**(మొదటి పేజీ తరువాయి)** ఈ సందర్భంగా వైఎస్ షర్మిలమ్మ మాట్లాడుతూ సూర్య వాస్తవం దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ప్రజాసమస్యలపై అనునిత్యం సామాజిక బాధ్యతతో, లక్ష్యంతో, ప్రజల జీవితాల్లో వెలుగు నింపి ముందుకు సాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, సూర్య వాస్తవం కడప జిల్లా విలేఖరుల బృందం పాల్గొన్నారు









సూర్య వాస్తవం దినపత్రికను
వివిధ ప్రాంతాల్లో ప్రజలవద్దకు
చేర్చిన సూర్య ప్రతినిధులు







